అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

## ఇంటర్‌నెట్‌తో ఇవిఎంలను అనుసంధానించలేం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు హ్యాక్ చేయడానికి అనువుగా వుంటాయని అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ చేసిన వ్యాఖ్యలపై భారత ఎన్నికల కమిషన్ శుక్రవారం స్పందించింది. సులభంగా, సక్రమంగా, కచ్చితమైన కాలిక్యులేటర్ల మాదిరిగా పనిచేసే ఇవిఎంలను భారత్ ఉపయోగిస్తోందని, వాటినిఇంటర్‌నెట్‌కు,వైఫైకు లేదా ఇన్‌ఫ్రారెడ్‌కు అనుసంధానించలేమని స్పష్టం చేసింది. కొన్ని దేశాలు ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థలు అనేక వ్యవస్థల మిళితంగా వుంటాయని ఇసి వర్గాలు తెలిపాయి. ఇంటర్‌నెట్ వంటి వివిధ ప్రైవేటు నెట్‌వర్క్‌లతో సహా పలు యంత్రాలు, ప్రాసెస్‌ల సమాహారంగా అవి వుంటాయన్నారు.భారత్‌లోఈ ఇవిఎంలు సుప్రీంకోర్టు నిర్వహించిన న్యాయబద్ధమైన పరిశీలనకు నిలబడ్డాయన్నారు. పోలింగ్ ప్రారంభం కావడానికి ముందుగా నమూనా ఎన్నికల నిర్వహణకు ఉపయోగించడంతోసహా వివిధ దశల్లో రాజకీయ పార్టీలుకూడావీటిని తనిఖీ చేశాయని ఆ వర్గాలు తెలిపాయి.

## లోన్లు ఇచ్చి సైబర్ మోసం

ఏప్రిల్ 11అమృత్ తెలంగాణ: సైబర్ నేరాలలో బాధితులను మోసం నుంచి బయటకు వెళ్లకుండా నేరగాళ్లు లోన్ ఆప్షన్స్ కూడా ఇస్తూ మరింత మోసం చేస్తున్నారు. తన వద్ద డబ్బు లేదని, తనకు స్థోమత లేదంటూ బాధితులు చెబుతుంటే.. మీ ప్రొఫైల్ బా గుంది, మీకు ఈజీగా మీరు కొన్న షేర్లపై రుణాలొస్తాయి, ఇప్పుడైతే మీరు డబ్బు ఎలాగైనా పెట్టి షేర్స్ కొనం డి, 50 శాతం డిస్కౌంట్ ప్రైజ్‌కు వస్తున్నాయంటూ మభ్య పెడుతున్నారు. అప్పటికే కొంత డబ్బు పెట్టి మధ్యలో ఆగిపోయిన బాధితుడు మరికొంత పెట్టుబడి పెడితే మొత్తానికి లోన్ వస్తుందనే ఆశతోనూ మరికొన్ని అప్పులు తెచ్చి సైబర్‌నేరగాళ్ల ఖాతాల్లో పోసేస్తున్నారు. ఇలా ట్రేడింగ్ మోసాలలో రోజు రోజుకు కొత్త పంథాలో మోసాలు చేస్తూ సైబర్‌నేరగాళ్లు బాధితుల వద్ద ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు.ఇలా రూ.5లక్షలు దాటాయంటే బాధితుడు తమ చేతుల్లోకి వచ్చేశాడనే భావనతో సైబర్‌నేరగాళ్లు ఈ లోన్ ఆఫర్స్ ఇస్తున్నారు.

సంపుటి: 01 సంచిక : 189. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.12.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే : కేటీఆర్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15- 16 నెలల్లో డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే 3డీ మంత్రతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోంది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకున్న తెలంగాణ రైతన్న కడుపు మీద కొట్టారు. ప్రజల దృష్టి మరల్చి, భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. హెచ్‌సీయూలో జరిగిన పర్యావరణ విధ్వంసంపై దేశం మొత్తం నివ్వెర పోయి చూసింది. అక్కడ పర్యావరణ విధ్వంసం, మూగజీవుల ప్రాణాలు మాత్రమే తీయలేదు. హెచ్‌సీయూ పక్కన ఉన్న అటవీ భూములను అడ్డం పెట్టుకుని ఒక అతిపెద్ద ఆర్థిక మోసానికి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. ఇదొక నేరపూరిత కుట్ర. తెలంగాణ ప్రజల పట్ల విశ్వాసఘాతుకం. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగ జీవాలకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ ప్రభుత్వ ఆరాటం వెనుక పదివేల కోట్ల రూపాయల స్కాం ఉంది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు కానీ ఇప్పటిదాకా దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1137 కోట్ల రూపాయలు దారి మళ్లించాడని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ దాడులు జరిగితే ఇప్పటిదాకా అధికార ప్రకటన రాలేదు. ఈ వ్యవహారాన్ని ఈ ఆర్థిక మోసాన్ని కూడా అదే కోవలో కలిపేసి కాంగ్రెస్ బీజేపీ ఒకరినొకరు కాపాడుకుంటారో.. లేదంటే నిజంగానే సమగ్ర విచారణకు ఆదేశించి మేము నిజాయితీగా ఉన్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ దోపిడీని ఉపేక్షించమని చెప్పి కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకోవాలి. దొంగ చేతికి నేను ఇప్పుడే తాళాలు ఎందుకని ఆ బీజేపీ ఎంపీ పేరు చెప్పడం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఈ దేశంలో సామాన్యుడు బ్యాంకు లోన్ తీసుకోవాలంటే 100 డాక్యుమెంట్స్‌ని వెరిఫై చేసి 100 కొర్రీలు పెట్టి లోన్ ఇస్తారు. అదే ఒక సంపన్నుడు అధికారపక్షంతో అనుబంధం ఉన్నవాడు లోన్ అడిగితే నిమిషాల్లోనే మంజూరు చేస్తారు. కనీసం భూమి ఉందో లేదో కూడా చెక్ చేయరు ఇక్కడ అదే జరిగింది. ఐసిఐసిఐ లాంటి దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు, భూ యాజమాన్య హక్కును పరిశీలించకుండానే ఆ భూమి ఎవరిదో తెలుసుకోకుండానే పదివేల కోట్లు లోన్ ఇవ్వడం ఆశ్చర్యం. ఈ భూ కుంభకోణం కర్త కర్మ క్రియ సూత్రధారి పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే. ఇన్ని క్లూస్ ఇచ్చాక జర్నలిస్టులు ఇన్వెస్టిగేషన్ చేయాలి అని కేటీఆర్ సూచించారు.

# కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్ : కష్టాల కడలిలో కలల సౌధం

## అమెరికాలో మనోళ్ల జీవనం ఆగమాగం
## చిన్న నేరం చేసినా తీవ్రమైన చర్యలు
## సోషల్ మీడియా పోస్టులపైనా కఠిన ఆంక్షలు
## వ్యతిరేక పోస్టులు పెడితే జాబ్స్ పోవడం ఖాయం
## అమెరికా కాదిది.. జైలు అంటున్న విదేశీయులు
## స్వదేశానికి రాలేక.. అక్కడే ఉండలేక పాట్లు
## ట్రంప్ దెబ్బకు వణకిపోతున్న ఇండియన్స్




హైదరాబాద్, అమృత్ తెలంగాణ: అమెరికా అంటే మహాద్భుతం.. మన ఊరి నుంచి ఎవరైనా అమెరికా వెళ్తున్నారంటే చాలు, వీధి చివర టీకొట్టు దగ్గర నుంచి.. పచ్చని పొలాలు దాటి ఊరి చివర దాకా ఒకటే ముచ్చట. పలానా వాళ్లబ్బాయి అమెరికా పోయిండని కథలు, కథలుగా చెప్పుకునేవారు. ఇక.. వాళ్లు స్వదేశానికి తిరిగివస్తే దేవుడు దిగివచ్చినట్టు, లేకపోతే అంతరిక్షం నుంచి ఊడిపడ్డ గ్రహాంతరవాసిలాగా చూసేవాళ్లు. షర్టు మీద కోటు వేసుకొని సూటు బూటుతో దిగితే చాలు.. ఊరంతా ఊరేగింపు తీసేవాళ్లు.. అమెరికా అంటే అంత గొప్పగా ఉండేది ఒకప్పుడు.. కానీ కాలాం మారింది . జనం ఎక్కువైతే మజ్జిగ పల్చన అయినట్టు, అమెరికాకు మనోళ్లు క్యూ కట్టడంతో సీన్ రివర్స్ అయ్యింది. అక్కడ ఏం జరుగుతుందో కళ్లారా చూస్తున్నాం కాబట్టి అమెరికాఅంటే ఇప్పుడు ఉలిక్కిపడే రోజులు వచ్చాయి.ఇప్పుడసలు కథ వేరే ఉంది.

సిగ్నల్ జంప్ చేసినా ఖేల్ ఖతమే..

అమెరికా ఇప్పుడు కళ్లు తెరిచింది. ఇన్నాళ్లూ ఊరుకుంది కానీ, ఇప్పుడు అసలు రూపం చూపిస్తోంది. మన దేశంలో ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసినట్టు, సిగ్నల్ జంప్ చేసినట్టు, ఎక్కడ పడితే అక్కడ బండ్లు పార్కింగ్ చేసినట్టు అమెరికాలోనూ వ్యవహరిస్తే.. అంతే సంగతి. వెంటనే పట్టుకొని వెనక్కి పంపిస్తున్నారు. ఇక్కడ ఎవరినైనా ఏమైనా మాట్లాడొచ్చు, దేశద్రోహులను కూడా వెనకేసుకొస్తారు. కానీ, అమెరికాలో అట్లా కాదు. అక్కడ దేశభక్తి అంటే దేశభక్తే దేశాన్ని వ్యతిరేకిస్తే ట్రంప్ లాంటి వాళ్లు కేసులతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. దేశం విడిచి వెళ్లాలనా ఆదేశాలు జారీ చేస్తున్నారు.

రూల్స్ బ్రేక్ చేస్తే అంతే సంగతి..

సోషల్ మీడియా పిచ్చిలో పడి, తెలిసీ తెలియక మనోళ్లు ఏదేదో పోస్టులు పెడుతున్నారు. పాలస్తీనాకు సపోర్ట్ చేస్తూనో.. ఇజ్రాయెల్‌ని తిడుతూనో ఏదో ఒకటి రాసేస్తుంటారు. అమెరికాలో అట్లా కాదు.. ఇలాంటివి జరిగితే అంతే, అకౌంట్లోకి మెరుపులా ఒక మెయిల్ వస్తుంది. అసలు విషయం ఏంటని ఆరా తీస్తే.. నువ్వు రూల్స్ బ్రేక్ చేశావని, సిస్టమ్‌ని ధిక్కరించావని చెబుతారు. ఏం తప్పు చేశామని అమాయకంగా మొహం పెడితే.. నీ సోషల్ మీడియా పోస్టులే నీ కొంప ముంచాయని లెక్క తేల్చేస్తారు.


వీకెండ్ పార్టీలు బంద్..

ఏ చిన్న తప్పు చేసినా కేసు నమోదు అవుతుంది. దాన్నుంచి బయటపడాలంటే కోర్టుల చుట్టూ తిరగాలి.. లీగల్ ఫైట్లు చేయాలి. ఇంకోపక్క ఉద్యోగాలు ఊడిపోతాయి. భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. అమెరికా వెళ్లడం ఒకప్పుడు కల.. కానీ, ఇప్పుడు అమెరికా వెళ్లడమే నరకంలా మారుతోంది. అక్కడున్న వాళ్లకు అమెరికా జైలే.. ఇల్లు, ఆఫీస్ తప్ప మరో చోటికి వెళ్లాలంటే తనిఖీల భయం పట్టుకుంది.. ఏ కేసు పెడతారేమోనని చాలామందిలో ఆందోళన ఉంది. వీకెండ్ పార్టీలు బంద్.. పబ్‌లలో విందులకు దూరం.. మాస్ గేదర్ మీటింగ్‌లకు గుడ్ బై చెప్పేస్తున్నారు.

ట్రంప్ దెబ్బకు వణికిపోతున్న భారతీయులు..

ఇల్లే కదా స్వర్గ సీమ అంటూ అక్కడవాళ్లు ఇంటిలోనే పాటలు పాడుకుంటున్నారు.. కారు బయటకు తీస్తే ఏ కేసు పడుతుందలోనేని భయంతో కాల్ టాక్సీలలో ప్రయాణిస్తున్నారు. ఆఫీసులకు దర్జాగా కారులో వెళ్లే మన టెక్ బాబులు, టెక్ అమ్మాయిలు ఎంచక్కా ఆఫీస్ బస్సులోనే వెళుతున్నారు. లేదంటే పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ సేవలనే వినియోగించుకుంటున్నారు.. ట్రంప్ దెబ్బకు చాలామంది తెలుగువారు మారిపోయారు.. జైలు కాని జైల్లో ఉంటున్నామని ఫోన్ చేసి ఘొల్లు మంటున్నారు. ఎఫ్1, బి 1, బి 2 వీసాలున్నా తప్పు చేస్తే ఇంటికి పంపేస్తారనే భయం అందరిలోనూ ఉంది. ట్రంప్ వార్నింగ్‌లతో గజగజ వణికిపోతున్నారు. ట్రంప్ ఉన్నాడు.. కాస్త జాగ్రత్తగా ఉండండి. డాలర్ డ్రీమ్స్ మోజులో కళ్లు మూసుకొని వెళ్లే రోజులు పోయాయి. ఇప్పుడు ప్రతి అడుగు వెయ్యి కళ్లతో ఆలోచించి వేయాల్సిన టైం ఇది అంటూ అక్కడున్న వాళ్ల హిత బోధ చేస్తున్నారు.

# ఈడి పై సుప్రీంకోర్టు అసహనం! ప్రజల హక్కుల గురించి ఆలోచించాలని చురకలు!



న్యూఢిల్లీ, అమృత్ తెలంగాణ: ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈడీకి ప్రాథమిక హక్కులు ఉంటే- ప్రజల హక్కుల గురించి కూడా ఆలోచించాలని అసహనం వ్యక్తం చేసింది. నాగ్రిక్ అపూర్తి నిగమ్ (నాన్) కుంభకోణం కేసును ఛత్తీస్?గఢ్ నుంచి దిల్లీకి బదిలీ చేయాలని ఈడీ చేసిన అభ్యర్థనను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. ఈ క్రమంలో ఈడీ పిటిషన్?పై న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది.

'ఆర్టికల్ 32 వ్యక్తిగత హక్కులను కాపాడడానికే'

వ్యక్తిగత హక్కులను కాపాడటానికి ఉద్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద రిట్ పిటిషన్?ను ఎలా దాఖలు చేస్తారని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్?లతో కూడిన ధర్మాసనం ఈడీని ప్రశ్నించింది. ఈ క్రమంలో ఈడీ తరఫున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు పిటిషన్ ను ఉపసంహరించుకోవడానికి న్యాయస్థానం అనుమతిని కోరారు. ఈ సందర్భంగా ఈడీకి కూడా ప్రాథమిక హక్కులు ఉన్నాయని వ్యాఖ్యానించారు. దీంతో సుప్రీంకోర్టు మండిపడింది. ఈడీకి ప్రాథమిక హక్కుల ఉంటే, అది ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలని వెల్లడించింది. ఆ తర్వాత పిటిషన్?ను వెనక్కు తీసుకునేందుకు అనుమతించింది. స్కామ్ ఏంటంటే?

ఛత్తీస్గఢ్లో ప్రజా పంపిణీ వ్యవస్థలో కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చూసే నోడల్ ఏజెన్సీ అయిన నాగ్రిక్ అపూర్తి నిగమ్ కార్యాలయాలపై 2015 ఫిబ్రవరిలో ఏసీబీ దాడులు చేసింది. రూ.3.64 కోట్ల విలువైన లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకుంది. అలాగే బియ్యం, ఉప్పు నమూనాలలో నాణ్యత లేదని, అవి మానవ వినియోగానికి పనికిరానివిగా తేలింది. దీంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో జరిగిన ఈ కుంభకోణం బయటపడింది. ఈ ఘటనపై 2019లో ఛత్తీస్గఢ్ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం, ఏసీబీ ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్ దాఖలు చేశాయి. వీటి ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది.

# మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎమ్మెల్యే సబిత



బడంగ్‌పేట్, ఏప్రిల్ 11:అమృత్ తెలంగాణ: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలాపూర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. మీర్‌పేట్ చౌరస్తాలో దళిత, బహుజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. జ్యోతి రావు పూలే మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని ఆమె గుర్తు చేశారు. విద్యకు పెద్దపీట వేసి నూతన మార్గాలను చూపించారని కొనియాడారు. వారి ఆలోచనలకే కొనసాగింపుగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో 1000 గురుకులాల్ని ప్రారంభించారని తెలిపారు. అందులో 600 గురుకులాలు ప్రత్యేకంగా బాలికల కోసం ఏర్పాటు చేశారని ఆమె వెల్లడించారు. దండేసి దండం పెట్టడం కాదు ఆశయాన్ని సాధించినప్పుడే ఆయనకు అదే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, సిద్దాల బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రమేష్, విజయ్, దయానంద్, మహిళా అధ్యక్షురాలు సునీత, సుర్విలత తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ ఫర్ దళిత్ స్టడీ సర్కిల్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



జూబ్లీహిల్స్, ఏప్రిల్ 11:అమృత్ తెలంగాణ: రహమత్ నగర్ డివిజన్ ఎస్‌పీ ఆర్ హిల్స్‌లోని సెంటర్ ఫర్ దళిత్ స్టడీ సర్కిల్ భవనాన్ని శుక్రవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సందర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14 న ఈ ప్రతిష్టాత్మక భవనాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులతో కలిసి ఇక్కడ పర్యటించి పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్లోని అన్ని అంతస్తులను అడుగడుగునా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనాన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయే విద్యార్థులు ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. ఉన్నత ఉద్యోగాలకు సిద్ధపడే అభ్యర్థులకు ఈ దళిత్ స్టడీ సర్కిల్ ఎంతగానో ఉపాయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీడీఎస్ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య, స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీడితుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే: సీఎం రేవంత్ రెడ్డి



అంబర్ పేట, ఏప్రిల్ 11:అమృత్ తెలంగాణ: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తాలో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావుతో కలిసి సీఎం పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలకు విద్యా హక్కు, బాల్య వివాహాలను అరికట్టడానికి పూలే జీవితం అంతా కృషి చేశారన్నారు. జ్యోతిబాపూలే సతీమణి సావిత్రీబాయి పూలే కూడా గొప్ప సంస్కర్త అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రీబాయి పూలే జయంతిని తెలంగాణలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి ఆమెను గౌరవించుకుందని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జ్యోతిరావు పూలే అడుగుజాడల్లోనే నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు



కడప, అమృత్ తెలంగాణ: కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీకోదండరామ స్వామి ఆలయంలో కొలువు తీరిన శ్రీసీతారామచంద్రమూర్తికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలతోపాటు ముత్యాల తలంబ్రాలను సీఎం చంద్రబాబు దంపతులు అందజేశారు. విజయవాడ నుంచి నేరుగా కడప ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు రోడ్డు మార్గంలో ఒంటిమిట్ట చేరుకున్నారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆ తర్వాత స్వామి వారి కళ్యాణం ప్రారంభమైంది. ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు భారీగా ఒంటిమిట్టకు చేరుకున్నారు. భారీగా భక్తులు తరలి రావడంతో.. అందుకు తగట్లుగా టీటీడీ, రాష్ట్ర దేవాదాయ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక చర్యలను చేపట్టాయి. అలాగే భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

ఇక ఈ రోజు రాత్రికి చంద్రబాబు దంపతులు స్థానిక టీటీడీ అతిథి గృహంలో బస చేయనున్నారు. శనివారం ఉదయం 9.00 గంటలకు ఒంటిమిట్ట నుంచి నేరుగా కడప విమానాశ్రయం చేరుకుని.. అక్కడి నుంచి విజయవాడకు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు ఈ రోజు ఉదయం ఏలూరు జిల్లాలోని ఆగిరిపల్లి మండలం వడ్లమానులో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు వర్గాల ప్రజలతో ఆయన మాట్లాడి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# పదేళ్లు పూలె గుర్తుకు



బనవత్ గోవింద్ నాయక్ నిర్మల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్.ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ తెలంగాణ సమాజం కర్రు కాల్చి వాత పెట్టిన బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ఏద్దేవ చేశారు. అసెంబ్లీ లో పూలే విగ్రహం పెట్టాలని ఇందిరా పార్కులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధర్నా చేస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు ఆయన అయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతు పద్దెల పాటు పూలే విగ్రహం ఏర్పాటు చేయకుండా బీఆర్ఎస్ ఏం చేసిందని ప్రశ్నించారు అధికారంలో ఉన్నప్పుడు పూలె విగ్రహం గురించి కవితకు గుర్తు రాలేదా? అని నిలదీశారు పూలె విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా. ఆయన ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నెరవేరుస్తుందని స్పష్టం చేశారు

# జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిది

## శాసనసభ్యులు పాయల శంకర్



అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ పూలమాల వేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిదని వివక్షలేని సమాజం కావాలనే ఆయన ఆశయాలను మనందరం పాటించాల్సిన అవసరం ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు చదువుతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని భావించిన ఆయన ఆ రోజుల్లోనే విద్యాభివృద్ధికి కృషి చేశారని ఆయన అన్నారు ఆయన ఆశయాలకు అనుగుణంగా సామాజికంగా అన్ని వర్గాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు బిసి సంఘాల నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని మృతి...

## భార్య పుట్టింటికి వెళ్లడంతో మనస్థాపం చెంది మద్యం మత్తులో ఆత్మహత్య..,

నిర్మల్ జిల్లా సర్సాపూర్ జి ఏప్రిల్ 11 అమృత్ తెలంగాణ సర్సాపూర్ జి మండలం లోని రాంపూర్ గ్రామానికి చెందిన అలకుంట రమేష్,28 గత కొన్ని సంవత్సరాల నుండి మద్యం త్రాగుడుకు బానిసై భార్యతో గొడవ పడడంతో భార్య గత ఆరు నెలల క్రితం తన తల్లిగారిల్లు లింబ-కే గ్రామానికి ఇద్దరి పిల్లలతో వెళ్ళింది. భార్య వెళ్లడంతో మనస్తాపం చెంది అలకుంట రమేష్, శుక్రవారం ఉదయం మద్యం మత్తులో ఇంట్లో ఎవరు లేని సమయంలో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో దూలానికి ఉరివేసుకొని మృతి చెందాడు అని భార్య అలకుంట రుక్మ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఎస్సై సాయి కిరణ్, కేసు నమోదు చేసి విచారణ విచారణ చేపట్టారు

# మహాత్మ జ్యోతిబా పూలే - అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు




కార్యక్రమంలోపాల్గొన్న మేధావులు

నిర్మల్ జిల్లా భైంసా:ఏప్రిల్ 11అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధావులు, గురు శిష్యులు మహాత్మ జ్యోతిబా పూలే మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కర్రోల బుచ్చయ్య గారు మాట్లాడుతూ, "సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి, అన్ని మతాల, కులాల ప్రజలలో ఏకత్వం ప్రబల్చిన మహనీయుడు జ్యోతిబా పూలే గారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. బాలికా విద్యలో తొలి అడుగు వేసి స్వదేశీ బాలికల పాఠశాలను స్థాపించినవారు. ఇటు అంబేద్కర్ గారు కూడా అంటరానితనం నిర్మూలన, సమానత్వం కోసం జీవితాన్ని అర్పించారు," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, "స్వతంత్ర భావాలతో జీవించే బానిస వేయిరెట్లు మెరు %-% బాబాసాహెబ్ గారు అన్నట్లు విద్యతోపాటు వినయం శీలం కలిగి ఉండటం అత్యంత అవసరం. దేశ అభివృద్ధి అంటే కేవలం భవనాలు కాదు, ప్రజల నైతిక అభివృద్ధే నిజమైన అభివృద్ధి." అని విద్యార్థులను ఉద్దేశించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్ గారు మాట్లాడుతూ, "బాబాసాహెబ్ తన కుటుంబాన్ని త్యాగం చేసి దేశ ప్రజల అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారు. 'ఎంత కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం' అన్న ఆయన వాక్యాన్ని మరిచిపోకూడదు," అని అన్నారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జాదవ్ ప్రకాష్ ఆధ్వర్యంలో, యూనిట్ 1, 2, ప్రభుత్వ పాలన శాస్త్రం, రాజనీతి శాస్త్రం విభాగాల సంయుక్తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పవన్ కుమార్, డా. పి.జి. రెడ్డి, సురేందర్, డా. శంకర్ రాజయ్య, డా. కోసారి సంతోష్ కుమార్, దివ్య తదితర అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల్లో అవకతవకలు జరిగినట్టుగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వెంటనే ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతీలాల్ నాయక్ డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా ఉస్మానియా యూనివర్సిటీలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోతీలాల్ మాట్లాడుతూ గతంలో పరీక్షా సమయంలో బయోమెట్రిక్ హాజరు తీసుకోలేదని, పేపర్ లీక్ అయిందని ఆరోపణలకే టీజీపీఎస్సీ నోటిఫికేషన్లు రద్దు చేసిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆధారాలతో సహా అక్రమాలను బహిర్గతం చేస్తున్నా నోటిఫికేషన్ ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు వేర్వేరుగా హాల్ టికెట్లు ఎందుకు జారీ చేశారని నిలదీశారు. 1:1 ప్రకారంగా విడుదల చేసిన తుది జాబితాలోని మెయిన్స్, ప్రిలిమ్స్ హాల్‌టికెట్ నంబర్లు విడుదల చేయాలని కోరారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్త్రీ విద్యకు బాటలు వేసిన మహనీయులు జ్యోతిబాపూలే సేవలు మరువలేనివి

## - మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడుకల్లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి పూలమాల వేస్తున్న దృశ్యం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : స్త్రీ అభ్యున్నతికి, బాలిక విద్య, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబా ఫుల్ దేశానికి చేసిన సేవలు యావత్ భారతదేశం ఎన్నటికీ మరిచిపోలేదని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వారి జయంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌లోని బీసీ స్టడీ సర్కిల్ వద్ద మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని నమ్మిన నాయకుడు జ్యోతిరావు పూలే గుర్తుచేశారు. భారతదేశంలో సామాజిక న్యాయానికి, విద్యా విప్లవానికి బదులు వేసిన గొప్ప శిల్పి అని అన్నారు. ఆయనను మనం కేవలం స్మరించుకోవడమే కాకుండా, ఆయన ఆశయాల ప్రకారం నడవాల్సిన అవసరం ఎంతో ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పరమేశ్వర్,ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సామారూపేష్ రెడ్డి, మావల మాజి ఎంపిపి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి,విజయ్ పొట్టిపెల్లి, సామాల ప్రశాంత్,విశ్వబోధి,ప్రభాకర్,ఫేరోజ్, అంబడి అక్షయ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు



ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను సన్మానిస్తున్న భవన నిర్మాణ కార్మిక జిల్లా అధ్యక్షులు బండారి పోశన్న



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ పక్కన ఉష్కం రఘుపతి బిజెపి నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ శుక్రవారం ఆదిలాబాద్ R&B అతిథి గృహం సమీపంలో కార్మికుల కోసం నిర్మిస్తున్న షెడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. రూ:25 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తూ షెడ్ నిర్మాణం చేపడుతున్నామని, కావున కార్మికులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక జిల్లా అధ్యక్షులు బండారి పోషన్న అధికారులు బీజేపీ నాయకులు ఉష్కం రఘుపతి లాలా మున్నా రాజేష్ రవి. వేద వ్యాస్. తదితరులు ఉన్నారు

# మహాత్మా జ్యోతిరావు199 వ జయంతి ఘనంగా మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు



అదిలాబాద్ జిల్లా మాల సంఘం నాయకులు



పూలమాల వేస్తున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పల రమేష్ పూలె విగ్రహం కి పుష్పాంజలి గటించి, అనగారిన వర్గాల అభ్యునతికి పూలె దంపతులు చేసిన సేవలను కొనియాడారు, దళిత జాతి కి ఎనలేని సేవలు చేసి చిరస్మరణీయలు అయ్యారని జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో బేర దేవన్న,మొట్టే కిరణ్ కుమార్, పాశం రాఘవేంద్ర, ముచ్చ రఘు,సింగరి అశోక్ మేదరి స్వామి, మలపతి సుభాష్, బోథ్ అధ్యక్షులు ఎలక రాజు, సురేందర్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

# రోగుల పట్ల సానుభూతి కరుణతో వైద్యం నిర్వహించాలి

వైద్య విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్
వైద్య విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేసి అభినందించిన జిల్లా ఎస్పీ.
ర్యాగింగ్ కు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపు.
తనది కూడా వైద్య కుటుంబం అని తెలియజేసిన జిల్లా ఎస్పీ.






: స్వాగతం పలుకుతున్న గుస్సాడీలతో

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ కళాశాల లో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న వైద్య విద్యార్థుల 12వ బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి ఆదివాసీల గుస్సాడి డప్పు వాయిద్యాల నడుమ సాదరంగా ఆహ్వానం పలికి స్వాగతించారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా తనది ఒక వైద్య కుటుంబం అని తెలియజేస్తూ, వైద్య విద్యార్థులు మరియు పోలీసులు కలిసి సమాజంలో విధులను నిర్వర్తిస్తుంటారని తెలియజేశారు. వైద్యులకు రోగుల పట్ల సానుభూతి మరియు కరుణ కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు కళాశాల నందు ర్యాగింగ్ కు మరియు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైద్య విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తో కలిసి కాన్వకేషన్ స్నాతకోత్సవ కార్యక్రమంలో డిగ్రీ పట్టాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థుల తల్లిదండ్రులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదు

## బాసర త్రిబుల్ ఐటీ ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన ఎమ్మెల్యే రామరావ్ పటేల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ధర్నాకు సంఘీభావం



త్రిబుల్ ఐటీ ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్



నిర్మల్ జిల్లా బాసర త్రిబుల్ ఐటీ ఏప్రిల్ 11 అమృత్ తెలంగాణ బాసర లో ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. శుక్రవారం బాసర త్రిబుల్ ఐటీ ముందు తమను రెగ్యులరైజ్ చేయాలని ధర్నా చేస్తున్న కాంటాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడారు. జీవో 21 వల్ల సంవత్సరాల తరబడి పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లుతుందన్నారు.. తక్షణమే జీవను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. రాష్ట్రంలో 13 యూనివర్సిటీలో 900 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారని, అందులో 200 మంది మహిళా ప్రొఫెసర్లు ఉన్నారన్నారు. న్యాయం చేయాలని ముఖ్యమంత్రి వద్దకు వెళితే, వారందరినీ అరెస్ట్ చేసి 13 పోలీస్ స్టేషన్లో దినమంతా నిర్బంధించడం ఏంటని మండిపడ్డారు. ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తానని, ప్రొఫెసర్లకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పడం సరికాదన్నారు. ఇచ్చిన వాగ్దానం మేరకు వారిని తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం

**జైనథ్ పోలీస్ స్టేషన్ నందు మూడు టిప్పర్లు, ఒక జెసిబి స్వాధీనం.**
**అర్ధరాత్రి స్పెషల్ ఆపరేషన్ నిర్వహించిన జైనథ్ పోలీసులు.**
**12 మందిపై సెక్షన్ 3 మరియు పిడిపిపి ఆక్ట్ కింద కేసు నమోదు.**
**వాహన డ్రైవర్లు, యజమానులు, ఇసుక సరఫరా చేయు వ్యక్తులపై కేసు నమోదు.**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లాలో ఎక్కడ ఎలాంటి అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోవాలన్న ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ (ఐపీఎస్) గారి ఆదేశాల మేరకు అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి, ఆధ్వర్యంలో జైనథ్ సిఐ డి. సాయినాథ్, జైనత్ ఎస్సై వి.పురుషోత్తం మరియు పోలీస్ సిబ్బంది శివాజీ, నర్సింగ్,మనోజ్ లు కలిసి తేదీ.11-04-2025 రోజున జైనథ్ మండలం సాంగ్వి గ్రామంలో పెనుగంగ నది నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు అర్ధ రాత్రి 01:00 గంటల సమయంలో సాంగ్వి నుండి ఆదిలాబాద్ కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్లు MH27 BX 6222, TS01 UC 6741 , TS12 UB 8510 మరియు ఒక JCB TS01 ER 5027 వాహనాలను సీజ్ చేసి అట్టి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు గంగాధర్,షేక్ మోసిన్, వెంకటేష్,సతీష్ మరియు వాటి వాహనాల యజమానులు వంగల తిరుపతిరెడ్డి, రాకేష్ రెడ్డి, కొండా లక్ష్మణ్, జ్ఞానేశ్వర్ ఇట్టి ఇసుక సరఫరా చేయు వ్యక్తులు పెందూరు గణేష్, పెందూర్ మాధవ్, నాగుల నరేష్ లపై ఇసుక దొంగతనం మరియు sec 3 of PDPP act క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. కావున అక్రమ దందాలు నిర్వహించే వారిపై ఉక్కు పాదము మోపుతున్నట్లు డి.ఎస్.పి జీవన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలు ఎవరు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## 199 వ మహాత్మా జ్యోతి బా పూలే జన్మదిన వేడుకలను బీసీ స్టడీ సర్కిల్ లో విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం భూక్తా పూర్ పూలే చౌక్ లో జ్యోతి బా పులే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన తరువాత జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జ్యోతి బా పూలే జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు పాయల్ శంకర్.






జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఇటీవలే స్కోచ్ అవార్డు అందుకున్న సందర్భంగా శాసన సభ్యులు పాయల్ శంకర్, బీసీ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.

అమృత్ తెలంగాణ: జ్యోతి ప్రజ్వలన గావించి మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్కోచ్ అవార్డు అందుకున్న సందర్భంగా శాసన సభ్యులు, బీసీ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీల విద్య కోసం పాటుపడిన మహాత్మా జ్యోతి బా పూలే అందరికి ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బా పూలే చేసిన కృషి మరువలేనిదని ఆయన ఆశయాలను, అడుగుజాడల్లో నడవాలని అన్నారు చదువుతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని భావించిన ఆయన ఆ రోజుల్లోనే విద్యాభివృద్ధికి కృషి చేశారని ఆయన అన్నారు ఆయన ఆశయాలకు అనుగుణంగా సామాజికంగా అన్ని వర్గాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, rdo వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారి రాజలింగు , డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బిసి సంఘ అధ్యక్షులు దత్తు, సెక్రటరి కలాల శ్రీనివాస్, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్, విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తూనికకు కోయటం జీవనాధారంగా చిట్టడవిలోకి వెళ్లి తప్పి పోయిన వారిని శ్రమించి రక్షించిన ఎస్పీ జానకి షర్మిల ఐపిఎస్ స్వయంగా పాల్గొన్న టీం





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్

నిర్మల్ జిల్లా మామడ మండలం కప్పనపల్లి గ్రామానికి చెన్దిన నలుగురు మహిళలు

1. రాజుల రాధ w/o సంతోష్, 35yrs, నాయక్పోడ్
2. కంబాల లింగవ్వ w/o అర్జున్, 36 yrs, నాయక్పోడ్ క్యాస్ట్
3. గట్లమీది లక్ష్మి w/o చిన్నయ్య, 40yrs, నాయక్పోడ్
4. బత్తుల సరోజా w/o మల్లయ్య, 40yrs,sc నేతకాని

వీరి గ్రామ సరిహద్దులో గల దట్టమైన అటవీ ప్రాంతం లో కి నిన్న సాయంత్రం 4 గంటలకు తునికి ఆకులు తెంపడానికి వెళ్లి దారి తప్పి అటవిలో తప్పిపోయినారు అన్న విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల IPS గారు స్వయంగా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపిఎస్ యుక్తంగా మూడు స్పెషల్ పార్టీ బృందాలతో అటవీ ప్రాంతం లో గాలింపు చర్యలు చేపట్టగా పోలీస్ అధునాతన సాంకేతికత తో drones upayoginchi నలుగురు మహిళలను భీమన్న గుట్టపై గుర్తించి వారిని సురక్షితంగా గ్రామానికి తీసుకొని రాగా గ్రామస్తులందరూ ఎస్పీ గారిని మరియు పోలీస్ బృందాన్ని పూలతో అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ ఎదురైనా పోలీస్ అక్క లా మీకు రక్షణ గా ఉంటామని, గ్రామ ప్రజలు అటవీ ప్రాంతాలకు వెళ్లు వారికి తగు జాగ్రత్తలు చెప్పడం జరిగింది. ఇట్టి ఆపరేషన్ లో పాల్గొన్న రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ఆర్ ఐ లు శేఖర్, రమేష్ , ఎస్ఐ లు, ఆర్.ఏసీ లను అభినందించారు. టీం లో పాల్గొని ఉదయం నుండి వెతికి పట్టుకున్న స్పెషల్ పార్టీ, all women special party shivangi బృందాలను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు

## వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాల్సిందే



అమృత్ తెలంగాణ: : వక్ఫ్ చట్టంలో చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్లిం పర్సనల్లా బోర్డు జెఎసి పిలుపు మేరకు ముస్లిములు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సవరణ బిల్లును వెనక్కి తీసుకునే వరకు ముస్లింలంతా ఏకమై కేంద్రంతో పోరాడుదామని అన్నారు. గుంటూరు పాతబస్టాండ్ సెంటర్లో ముస్లిములు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ, వైసిపి, కాంగ్రెస్, టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. స్థానిక టిడిపి ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మద్దతు ఇవ్వటానికి రావడంతో అదే వేదికపై ఉన్న వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జ్ నూరి ఫాతిమా పార్లమెంట్లో బిల్లుకు మద్దతు పలికి, ఇక్కడ ఎవరికి మద్దతు ఇవ్వటానికి వచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

# కలెక్టరేట్ లో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు జ్యోతి బా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు జ్యోతిబా పూలే పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి కాలంలో ఉన్న వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి మహిళల అభ్యున్నతికి పాటుపడ్డారని తెలిపారు. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబా పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళల విద్యకు ఆజన్మాంతం కృషి చేశారని తెలిపారు. మహిళా విద్యను ప్రోత్సహించడానికి దేశంలోనే మొట్టమొదటిసారిగా తొలి బాలిక పాఠశాలను ప్రారంభించారన్నారు. జ్యోతిబా పూలే జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేసే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహనీయుల జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ జ్యోతిబా పూలే ను మార్గదర్శకంగా తీసుకొని, ఆయన ఆశయాలకు కృషి చేయాలనీ కోరారు. జిల్లా కేంద్రంలో జ్యోతిబాపూలే భవనం, విగ్రహం ఏర్పాటు కోసం పలువురు సంఘ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేయగా, జ్యోతిబాపూలే భవన ఏర్పాటు దిశగా ప్రయత్నం చేస్తామని అదనపు కలెక్టర్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, మైనారిటీ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఎల్డిఎం రామ్ గోపాల్, జిల్లా పరిశ్రమల మేనేజరు నరసింహారెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు నర్సాగౌడ్, భాస్కర్, ప్రభాకర్, మనోజ్, ముడుగు సత్యనారాయణ గౌడ్, ఇతర నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నో స్టాక్ - రేషన్ దుకాణాల దగర సన్నబియ్యం లేవనే బోర్డులు




ఆదిలాబాద్, ఏప్రిల్ 10 అమృత్ తెలంగాణ:: ఆదిలాబాద్ జిల్లాలో సన్నబియ్యం పంపిణీ ఆదిలోనే హంసపాదుగా మారింది. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించినా ప్రహసనంగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. సన్నబియ్యం పంపిణీలో సమస్యలు పరిష్కరించాలని స్వయంగా డీలర్లు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. దీంతో పంపిణీ పథకం లోప భూయిష్టంగా ఉందనడానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఆదిలాబాద్ జిల్లాలోని 18 మండలాల్లో 1,91,676 మంది లబ్ధిదారులకు 356 రేషన్ దుకాణాల ద్వారా ప్రతినెల 4062.83 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. మార్చి నెల వరకు ఫ్లోరిఫైడ్ బియ్యాన్ని పంపిణీ చేసిన ప్రభుత్వం ఈ నెల 1వ తేదీ నుంచి సన్నబియ్యం పంపిణీని ప్రారంభించింది.

దర్శనమిస్తున్న బియ్యం లేవనే బోర్డులు

ఆదిలాబాద్ జిల్లాలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ ప్రారంభం కాగా మొదటి నుంచి సమస్యలు వెంటాడుతున్నాయి. పలు మండలాల్లో గ్రామాలకు బియ్యం పంపిణీలో జాప్యం జరిగింది. దీంతో లబ్ధిదారులు రేషన్ దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. ఆదిలాబాద్ పట్టణంలోను పలు దుకాణాల్లో ఐదు రోజులుగా పంపిణీ నిలిచింది. పట్టణ పరిధిలో 42 దుకాణాలు ఉండగా చాలా దుకాణాల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి.

ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి వచ్చిన బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశామని, స్టాక్ అయిపోవడంతో బోర్డులు పెట్టాల్సి వచ్చిందని రేషన్ డీలర్లు అంటున్నారు. సన్నబియ్యం తీసుకుందామని దుకాణాలకు పోయిన లబ్ధిదారులు నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తుండడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

కలెక్టర్కు వినతిపత్రం

సన్నబియ్యం పంపిణీలో సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్లు గురువారం కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఎంఎల్ పాయింట్ల నుంచి సన్నబియ్యంకు బదులు దొడ్డుబియ్యం సరఫరా అవుతున్నాయని, ఈ బియ్యం పంపిణీ చేస్తే లబ్ధిదారులు తమతో గొడవకు దిగుతున్నారని తెలిపారు. బియ్యం సరఫరా కాకపోవడంతో దుకాణాలను మూసివేసి నో స్టాక్ బోర్డులు పెట్టామని, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద బియ్యం నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పోర్టబిలిటీ వచ్చిన వెంటనే అలాట్మెంట్కు సరిపడా బియ్యం రేషన్ దుకాణాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, నిల్వలు లేని కారణంగా పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతుందని, లబ్ధిదారులకు బియ్యం అందేలా పంపిణీ తేదీని పొడిగించాలని వినతిపత్రంలో కోరారు.

దొడ్డు బియ్యం ఇస్తున్నారు..

ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని పలు దుకాణాలకు ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి సన్నబియ్యం రావడం లేదు. దొడ్డు బియ్యం ఎందుకు వస్తున్నాయని సివిల్ సప్లయ్ అధికారులను అడిగితే గంగా, గోదావరి రకం సన్నబియ్యం దొడ్డుగానే ఉంటాయని సమాధానం ఇస్తున్నారని రేషన్ డీలర్లు అంటున్నారు. ఈ బియ్యం తీసుకున్న లబ్ధిదారులు తమతో గొడవ పడుతున్నారు. దుకాణాల్లో బియ్యం అయిపోగా సరఫరా చేయాలని అధికారులను అడిగితే నిల్వలు లేవని అంటున్నారు. దీంతో నో స్టాక్ బోర్డులు పెట్టాల్సి వచ్చింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి. – వేణుగోపాల్, అధ్యక్షుడు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం, ఆదిలాబాద్

# ఆదివాసీ సంస్కృతి గొప్పది



జైనూర్, ఏప్రిల్ 11.అమృత్ తెలంగాణ: ఆదివాసీ సంస్కృతి ఎంతో గొప్పదని ఉత్తర్ప్రదేశ్రాష్ట్ర ప్రత్యేక బృంద సభ్యులు పేర్కొన్నారు. గురువారం మార్లవాయిలో పర్యటించారు. అడవిబిడ్డలు వారికి బొట్టుపెట్టి రుమాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. కుమ్రం భీం, హైమన్ డార్ఫ్ ఎలిజబెత్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి డీఆర్డీవో దత్తరాం, జడ్పీ సీఈవో లక్ష్మీ నారాయణ, డీపీవో భిక్షపతిగౌడ్ వారికి వివరించారు. శ్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్డు, పల్లె ప్రకృతి వనం, డిజిటల్ లైబ్రరీ, హైమన్ డార్ఫ్ మ్యూజియం, నర్సరీ తదితర అభివృద్ధి పథకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఐకేపీ, ఈజీఎస్, గ్రామ పంచాయతీల్లో చేపట్టే కార్యక్రమాలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్లవాయి గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ బీర్షావ్, ఐకేపీ ఉద్యోగి రాజ్కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో నగేశ్, ఎంపీవో మోహన్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, గ్రామ పటేల్ ఆత్రం భగవంతు రావు, గ్రామస్తులు కనుక గణపతి, ప్రతిభ, వెంకటేశ్, జమున, సావిత్ర, ఐకేపీ సీసీలు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పి ఎం డి ఎస్ పలు పంటలు వేయడం వలన రసాయన ఎరువుల భారం తగ్గించుకోవచ్చు





అమృత్ తెలంగాణ: చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి రైతు సేవా కేంద్రంలో పి ఎం డి ఎస్ కిట్స్ సాముహికంగా తయారు చేయడం జరిగినది, ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ నాయక్ హాజరు కావడం జరిగింది.శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రీ మాన్సూన్ డ్రైసోయింగ్ ఖరీఫ్ లో ప్రధాన పంట వేసే 45 రోజులు ముందుగానే పలుపంటలు వేసే విధానాన్నిహోపి ఎం డి ఎస్ అంటారు రైతుల పిఎండిఎస్ వేసుకోవడం వలన భూమిలో కార్బన్ శాతం పెరుగుతుంది, పశువులకు మేతకు ఉపయోగపడుతుందిహోరైతులు కొంత ఆదాయాన్ని తీసుకోవచ్చు 365 రోజులు భూమిని కప్పి ఉంచడం వలన నేల గుల్లబారుతుంది, అందరూ కూడా పిఎండిఎస్ వేసుకోవాలని సూచించారు, మాజీ జెడ్పిటిసి మైలా వెంకటరామరాజు మాట్లాడుతూ పి ఎం డి ఎస్ వేయడం వలన నేల కోతకు గురి కాదు, దీని వలన భూమి ఉపరితలంపై ఉండే సూక్ష్మజీవులు అధిక వర్షాలకు కొట్టుకుని పోకుండా ప్రధాన పంటకు మేలు చేస్తాయి పలు పంటల సాగు వల్ల భూమిలో జీవ వైవిధ్యం పెరుగి సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి,కలుపుకూడా రాదు అని పలు పంటల సాగువలన ప్రధాన పంటలో చీడపీడలు తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది దీనివలన ప్రధాన పంటలో దిగుబడులు పెరుగుతాయి, ప్రధాన పంటలో వాతావరణాన్ని తట్టుకుని నిలబడే సామర్థ్యం పెరుగుతుంది అని తెలియపరిచారు,ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ వీరలక్ష్మి,ఎం టి శ్యాంబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అభిలాష్, అదుషా,వి ఏ ఏ లు, రైతులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





ఒంగోలు :అమృత్ తెలంగాణ: బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక లాయర్ పేట, రైతు బజార్ వద్ద ఉన్న శ్రీ చిట్టీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద పెరుగుతున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేసారు. దేవస్థాన ప్రధాన అర్చకులు,దేవస్థానం నిర్వాహకులు అళఘరి శ్రీనివాసాచార్యులు వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ ట్రస్ట్ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు చేయటం సంతోషమన్నారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి రామరాజు మల్లిఖార్జున రావు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, వేసవి దృష్ట్యా నగరంలోని పలు ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దీనికి దాతలసహకారంకోరుతున్నా మన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డా. లంకా ప్రసన్న కుమార్, శివదేవుని మురళీధర్, దూపాటి రఘురామ్, సీహెచ్ రామారావు, పి నరసింహా రావు, కె డి వి ప్రసాద్, రాంబాబు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నాం : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్




అద్దంకి (బాపట్ల) అమృత్ తెలంగాణ:: ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. శుక్రవారం అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. నేడు జ్యోతిభాపూలే జయంతి సందర్భంగా రెండు కస్తూర్భా గాంధీ విద్యాలయాలకు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి.రవి కుమార్ మాట్లాడుతూ సుమారు రూ.3 కోట్ల వ్యయంతో బల్లికురువ, ఏల్చూరుల్లో విద్యాలయాల నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. సరైన సౌకర్యాలు లేక కస్తూర్భా గాంధీ విద్యాలయాల పిల్లలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ చర్యల కారణంగా 12 వేల మంది విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమయ్యారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్భా గాంధీ విద్యాలయాల నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని తెలిపారు. ఆరు నెలల్లోనే విద్యాలయాల నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. దాతల సహకారంతో బాలికలకు నాణ్యమైన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాలికలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రాథమిక హక్కు అయిన విద్యను అందరికి అందించడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని వెల్లడించారు.

# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!




తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ



సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్ స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్



తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్‌డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫోటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



ఈశాన్యామహేశ్వరిహాట్ ఇన్ బ్లూ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com